441) భవుళి / ఆనందభైరవి

ప॥ హరిసే వొకటే యనంతము । గురుబోధలకును కొలదే లేదు ॥

చ॥ తలచినకొలదే తన్లో భావము । నిలిపినకొలదే నేమము ।
పలికినకొలదే పరమగుసత్యము । యిల నెవ్వరికిని యెక్కుడు లేదు ॥

చ॥ జరిపినకొలదే సకలాచారము । నెరపినకొలదే నిజకీర్తి ।
తిరము సేయుకొలదే ధర్మంబును । యిరవుగ నందుకు నెక్కుడు లేదు ॥

చ॥ సేసినకొలదే చేకొనుకర్మము । రోసినకొలదే రుచివిరతి ।
ఆసల శ్రీవేంకటాధిపుశరణను । దాసుడే యెక్కుడు తప్పె లేదు ॥